తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
22 ఫిబ్రవరి 2026
పేజీలు : 8
Follow :

# సవాలు విసిరి వెన్నుచూపిన ఎమ్మెల్యే

## కామారెడ్డి కాలేజీ భూముల అవినీతిపై కాంగ్రెస్ ధ్వజం





**కామారెడ్డి జిల్లా ప్రతినిది ఫిబ్రవరి 21 (జనం సాక్షి)**
కామారెడ్డి పట్టణంలోని డిగ్రీ కళాశాల భూముల వ్యవహారం ఇప్పుడు రాజకీయ దుమారం రేపుతోంది. అవినీతి ఆరోపణలపై చర్చకు రావాలని సవాలు విసిరి, తీరా సమయం వచ్చేసరికి హౌస్ అరెస్ట్ పేరుతో ఎమ్మెల్యే వెనకడుగు వేశారని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు.కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్ఎస్ఉఐ జిల్లా అధ్యక్షులు నాయకులు ఐరేని సందీప్ కుమార్ ,పట్టణ అధ్యక్షులు పండ్లరాజు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి ,ఎమ్మెల్యే తీరును ఎండగట్టారు.మా నాయకుడి ఇంటి పత్రాల ఆరోపణకు సాక్ష్యం పత్రాలు చూపించారు,ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు:కమిటీలో సభ్యత్వంపై ప్రశ్నలు అసలు కాలేజీ పరిరక్షణ కమిటీలో ఎమ్మెల్యే మెంబర్‌గా ఎలా అయ్యారో సమాధానం చెప్పాలన్నారు.మీ తండ్రి కె.పి. రాజారెడ్డి కోశాధికారిగా, మీరు సభ్యులుగా ఉన్న కమిటీలో జరిగిన అక్రమాలకు మీరే బాధ్యత వహించాలన్నారు.మీ మిత్రుడైన అరోరా కాలేజీ యాజమాన్య కుటుంబానికి ఈ కమిటీలో చోటు ఎలా కల్పించారని ప్రశ్నించారు ప్రశ్నించారు.భూ పత్రాల మాయాజాలం రూ. 6 కోట్ల అప్పు కాలేజీ భూములకు సంబంధించిన పత్రాలు మీ తండ్రి వద్ద ఉండగా, అవి అరోరా కాలేజీ యాజమాన్యం చేతికి ఎలా వెళ్లాయన్నారు.కొత్త వారికి కమిటీలో సభ్యత్వం ఇచ్చిన వెంటనే పాత కమిటీ సభ్యులందరూ ఎందుకు రాజీనామా చేశారన్నారు.ప్రభుత్వ సంస్థలకు ఇచ్చిన భూముల లెక్కలేవని,సబ్‌స్టేషన్, ఎఫ్.సి.ఐ గోదాం, ఆర్ అండ్ బి, టెక్రియాల్ సబ్‌స్టేషన్‌లకు కేటాయించిన భూముల ద్వారా కాలేజీ కమిటీకి కోట్లాది రూపాయలు వచ్చాయని.ఆ నిధులన్నీ ఎటు వెళ్లాయో, వాటి లెక్కలేమిటో బహిర్గతం చేయాలని సవాల్ చేసే సవాల్ చేశారు.భవన నిర్మాణాల్లో దొంగ లెక్కలు అరోరా కాలేజీ మరియు కర్షక్ బి.ఎడ్ కాలేజీ యాజమాన్యాలు తాము సొంతంగా బిల్డింగులు కట్టుకున్నామని చెబుతున్నాయి.అయితే, వారు కట్టుకున్న భవనాలపై కమిటీ వారు లెక్కలు చూపించి నిధులు డ్రా చేయడం వెనుక ఉన్న మర్మమేమిటని ప్రశ్నించారు?మేము ఆధారాలతో సహా చర్చకు రావడానికి సిద్ధంగా ఉన్నాం. కాలేజీ భూములను కాపాడాల్సిన బాధ్యత కలిగిన కమిటీ సభ్యులే అవినీతికి పాల్పడటం సిగ్గుచేటు. ఈ కుంభకోణంపై ఎమ్మెల్యే ప్రజలకు ఖచ్చితంగా సమాధానం చెప్పి తీరాలని, కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ నేతల అబద్ధపు ప్రచారాలు

- ప్రాంతంతో సంబంధం లేని నేతలతో రాజకీయాలా?
- బీఆర్ఎస్ తీరుపై తీవ్ర ఆగ్రహం
- ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చి, ఫోటోలకు ఫోజులిచ్చి మాయమయ్యే నాయకులను ఇప్పటికే తిరస్కరించారు
- వేములవాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రకటన



వార్తా లోపలి పేజీలో

## టాస్క్ సెంటర్ ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఉచిత శిక్షణ దరఖాస్తుల స్వీకరణ
- ఫిబ్రవరి 28 లోపు టాస్క్ సెంటర్లో పేరు నమోదు చేసుకోవాలి



7లో

## సీఎం కప్ క్రీడల్లో బంగారు పతకం సాధించిన ఆనంది




**మంథని, (జనంసాక్షి) :** హనుమకొండ జే ఎన్ ఎస్ స్టేడియంలో జరిగిన సీఎం కప్ 18 సంవత్సరాల విభాగంలోని 400 మీటర్స్ రాష్ట్రస్థాయి బంగారు పతకం సాధించిన నల్లవెల్లి ఆనంది. పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి శంకర్ భారతిల రెండవ కూతురు ఆనంది.. కమాన్ పూర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఆనంది ఈ సందర్భంగా కోచ్ సుబ్బారావు కమాన్పూర్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సుధాకర్, పెద్దపల్లి డి ఎస్ వై సురేష్, పెద్దపెల్లి అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి గట్టయ్య, కమాన్పూర్ ఎంఈఓ విజయ్ కుమార్ గౌడ్, పిఈటి లు లు జావేద్, రేణుక, విష్ణు, ప్రణయ్, కొమురయ్య లు అభినందించినారు.

## అల్మాస్‌పూర్ గ్రామంలో ఉన్న కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ





**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 21,(జనంసాక్షి) :**
పదవ తరగతి విద్యార్థులు అన్ని సబ్జేక్టులు బాగ చదువాలని, రాయాలని కష్టపడి, ఇష్టపడి చదివితేనే తల్లి, తండ్రి, గురువుల ఆశయాలు సాధించవచ్చని భవిష్యత్తులో విద్యార్థులు అభివృద్ధి చెందుతారని, పదవ తరగతి మార్కులే విద్యాభాసంలో కీలకం ఇంచార్జీ కలెక్టర్ గరిమ అగ్రమాల్ విద్యార్థులకు సూచించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అల్మాస్‌పూర్ గ్రామంలో గల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్‌లను పరిశీలించారు. కిచెన్, వంటగది, స్టోర్ రూమ్, భోజనానికి వినియోగించే ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. తరగతి గదుల్లో బోధన కొనసాగుతుండగా పరిశీలించారు. పదో తరగది గదికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. అన్ని సబ్జెక్టుల సిలబస్ పూర్తి అయిందా అని ఇంచార్జి కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సైన్స్‌కు సంబంధించి ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులతో నాడీకరణ నిర్మాణ నమూనాను బోర్డుపై గీసి దాని భాగాలు వివరించాలని సూచించారు. పలువురు విద్యార్థులు గీయగా వారిని అభినందించారు. ప్రతి విద్యార్థికి జీవితంలో పదో తరగతి కీలకమని తెలిపారు. విద్యార్థులు ఒక ప్రణాళిక రూపొందించుకొని ప్రతి సబ్జెక్టుకు సంబంధించి గత ప్రశ్నాపత్రాలు సాధన చేయాలని సూచించారు. ఆ సమాధానాలను మరోసారి సమీక్ష చేసుకోవాలని పేర్కొన్నారు. పదో తరగతి మార్కులే ఉన్నత విద్యాభ్యాసంలో కీలకంగా మారుతాయని వివరించారు. ఇప్పటి అంశాలే రానున్న తరగతుల్లో మరింత విస్తృతంగా ఉంటాయని అన్నారు. మంచిగా చదివి వివిధ ఉన్నత ఉద్యోగాలు, వృత్తుల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. కెరీర్‌లో స్థిరపడిన తరువాతే మిగితా విషయాలు ఆలోచించాలని సూచించారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. విద్యాలయం పైన అదనపు తరగతి గదుల నిర్మాణాలపై టీజీఈడబ్ల్యూఐడీసీ ఏఈల నుంచి ఆరాతీశారు. నిర్మాణ పనులను త్వరతగతిన పూర్తి చేయాలని ఇంచార్జీ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత నే మానాల టూ మరిమడ్ల రోడ్డు పనులు

### మండల అధ్యక్షుడు తూమ్ జలపతి



**రుద్రంగి ఫిబ్రవరి 21**రుద్రంగి మండలం ఉమ్మడి మానాల నుండి మరిమడ్ల వరకు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నే బీటీ రోడ్డు పనులు ఊపందుకున్నాయి అని రుద్రంగి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తూమ్ జలపతి అన్నారు. శనివారం మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి అట్టి రోడ్డు పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పది సంవత్సరాలుగా రోడ్డు పనులు వేయక వదిలి వేసిన టిఆర్ఎస్ పార్టీ ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందని ఇట్టి రోడ్డు పని కి నిధులు మంజూరు చేసి పనులను వేగవంతం చేస్తున్న వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మరియు రాష్ట్ర కోపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి లకు హృదయ పూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇస్లావత్ కిషన్, భూక్య జవహర్ లాల్ నాయక్, గుగులోతు గంగాధర్, మాజీ ఎంపీటీసీ గుగులోతు రాజు నాయకులు జక్కుల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని మంథని మండలంలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన అమ్మకుంటి హారిక కి రూ.2.00 లక్షలు ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. మాధురి నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్య ంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2.00 లక్షలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు శుక్రవారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## రాయికల్ మున్సిపల్ పాలకవర్గానికి ఘనంగా సన్మానం



**జనం సాక్షి రాయికల్ :**శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా రాయికల్ మున్సిపల్ చైర్మన్ పాలకవర్గం ఎన్నికైన శుభ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వారిని ఘనంగా సన్మానించడం జరిగినది ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్ మాట్లాడుతూ....రాయికల్ పట్టణ అభివృద్ధి కొరకు నూతన కార్యవర్గం అహర్నిశలు కృషి చేస్తూ మంచి కార్యక్రమాలకు శ్రీ ఆంజనేయ స్వామి అండ దండలు ఉండాలని కోరుకుంటూ వారిని సన్మానించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన చైర్మన్ కట్కం రవీందర్ గారు వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి కౌన్సిలర్లు తోపారపు ప్రశాంతి సురేష్ భూక్య రాకేష్ నాయక్ కూనరపు మానస భూమేష్ వేముల మౌనిక రాము బాపురపు నరసయ్య కడకుంట్ల నరేష్ ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యుల ఓరియంటైశన్ శిక్షణ కార్యక్రమం ముగింపు



**జనం సాక్షి రాయికల్ :**తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి (ఉఎఖీఆ) హైదరా బాద్ వారి సౌజన్యం తో నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ఓరియం టైశాను అయిదు రోజుల శిక్షణా కార్యక్ర మం రాయికల్ మండ లం అల్లిపూర్ గ్రామంలోని రైతు వేదిక యందు గత అయిదు రోజులపాటు జరుగుతున్న శిక్షణా కార్యక్రమం శనివారం రోజున ముగిసింది. ఈ కార్యక్రమానికి హాజరైన శిక్షణా తరగతుల్లో పాల్గొన్న పది గ్రామాల వార్డు సభ్యులు పాల్గొని ఎంతో శ్రద్ధ గా వారు చెప్పిన శిక్షణా నుంచి చాలా నేర్చుకున్న మని హాజరైన వార్డు సభ్యులు అన్నారు. గ్రామ పంచాయతీ నకు సంబంధించిన చాలా విషయాలు తెలియజేశారు. వార్డు సభ్యుల విధి విధానాలు గూర్చి శిక్షణా కార్యక్రమం యందు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీఓ సుష్మ, వివిధ ట్రైనింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా మెడికల్ షాప్ ప్రారంభోత్సవం



**సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 21 (జనం సాక్షి)** సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మార్కండేయ ఫార్మసీ (మెడికల్ షాప్ ) ను మునిసిపల్ చైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూసిరిసిల్ల పట్టణం లో ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండేవి ధంగా శ్రీ మార్కండేయ ఫార్మసీని ఏర్పాటు చేసినందుకు ముందుగా శ్రీ మార్కండేయ ఫార్మసీ యాజమాన్యం వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.అదేవిధంగా అన్ని జబ్బులకు సంబంధించిన మందులు ఎప్పుడూ స్టాక్ ఉండేలా చూసుకొని వినియోగదారుల మన్ననలు పొందుతూ సమాజం లో మంచి పేరు సాధించి భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాలలో శ్రీ మార్కండేయ ఫార్మసీ బ్రాంచ్ లను ఏర్పా చేసుకొని ఈ సంస్థ మరింత అభివృద్ధి చెందాలన్నారు.ఈ కార్యక్రమంలో బి,ఆర్,ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్,కౌన్సిలర్ సభ్యులు గెంట్యాల శ్యామల శ్రీనివాస్,బత్తుల రమేష్ , వేముల రాములు,బుర్ర నారాయణ గౌడ్,దూడం శ్రీనివాస్, వెంగల లక్ష్మీనర్సు , ఎలుక వెంకటేశం,మంచె శ్రీనివాస్,రిక్కమల్ల సంపత్, బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ జిందం చక్రపాణి, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ చొప్పదండి ప్రకాష్,బిజెపి టౌన్ ప్రెసిడెంట్ దుమాల శ్రీకాంత్, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు..

## వార్డు మెంబర్‌ల మొదటి విడత శిక్షణ పూర్తి



**జనం సాక్షి రాయికల్ :**రాయికల్ మండలం లో మొదటి బ్యాచ్ పద్నాలుగు గ్రామ పంచాయితిల కు అల్లిపుర్ రైతూ వేదికలో గత ఐదు రోజులుగా జరుగుతున్న గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల శిక్షణా కార్యక్రమం శనివారం ఘనంగా ముగిసింది. ఇట్టి శిక్షణ శిబిరానికి అథితిగా వచ్చిన ఎంపీఓ సుష్మ మాట్లాడుతూ...శిక్షణలో నేర్చుకున్న విషయాలను వార్డు సభ్యులు తమ పరిధిలోని గ్రామ అభివృద్ధికి ఉపయోగించాలని సూచించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న సభ్యులకు ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. ఇట్టి సందర్భంగా ట్రైనర్ ఎలిగేటి నరేష్ మాట్లాడుతూ.. గ్రామ పాలనలో వార్డు సభ్యులు అత్యంత కీలకమని, వారు తమ విధులు మరియు బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. గత ఐదు రోజులుగా వార్డు సభ్యులకు గ్రామ పంచాయతీ నిధుల వినియోగం, గ్రామ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ) తయారీ, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, వార్డు సభల నిర్వహణ మరియు పారిశుద్ధ్యం వంటి అంశాలపై సమగ్ర శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.వార్డు మెంబర్ అత్తినేని వనిత మాట్లాడుతూ...గ్రామ సమస్యల పైన మాకున్న అనుభవానికి ఈ శిక్షణ తోడు కావడం వలన మా వార్డు సమస్యల పరిష్కారం చేసుకోగలం అనే నమ్మకం కలిగింది. అధికారులతో, ప్రజా ప్రతినిధులు తో సమన్వయం చేసుకుంటూ గ్రామ అభివృద్ధి లో భాగస్వామ్య చేసుకొని గ్రామ అభివృద్ధి కి తోడ్పటు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శేఖర్, ట్రైనింగ్ అధికారులు, వార్డ్ మెంబర్స్ పాల్గొన్నారు.

## నూనె గింజల పంట సాగుపై రైతులకు శిక్షణ



**మల్లాపూర్, ఫిబ్రవరి21 (జనం సాక్షి)**వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ సౌజన్యంతో వ్యవసాయ శాఖ సంయుక్తంగా ముత్యంపేట గ్రామంలో నూనె గింజ పంటల సాగు యాజమాన్యంపై రైతులకు ఒకరోజు శిక్షణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడిఏ కోరుట్ల దండ రమేష్ మాట్లాడుతూవేసవి కాలంలో సాగు చేయడానికి నువ్వు పంట అనుకూలమైన నూనె గింజల పంట అని తెలిపారు దీనికి తక్కువ పెట్టుబడి స్వల్పకాల పరిమితి ఎగుమతి ప్రాధాన్యతం ఉంది. తక్కువ నీటి వనరులు అన్ని రకాల నేలలలో సాగు చేయడానికి అనుకూలంగా ఉంది. నువ్వు పంటలు అధిక దిగుబడును సాధించడానికి చేపట్టవలసిన ఎరువుల యాజమాన్యం నీటి యాజమాన్యం కలుపునివారణ పురుగులు తెగుళ్ల సస్య రక్షణ గురించి వివరించడం జరిగింది.ఆయిల్ పామ్ సాగు గురించి వివరిస్తూ తోట నాటిన 3 సంవత్సరాల తర్వాత దిగుబడి ప్రారంభమై 30 సంవత్సరాల వరకు కొనసాగును. మొదటి 3 సంవత్సరాల వరకు అన్ని రకాల కూరగాయలు, వేరుశనగ, సోయా, ప్రత్తి, పెసర, మినుములు, శనగ, కుసుమ, పసుపు, జొన్నలు, మక్కలు, సజ్జ, ఎర్ర జొన్నలు మొదలగు మెట్ట పంటలను అంతరపంటలుగా వేసుకోవచ్చు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి లావణ్య హార్టికల్చర్ అధికారి అర్చన వ్యవసాయ విస్తరణ అధికారి సంధ్య వంశీ వైష్ణవి గజానంద్ అనిల్ సర్పంచ్ తేలు నరేష్ ఉప సర్పంచ్ పోతయ్య రైతులు భూమరెడ్డి రాజేశ్వర్ రెడ్డి నరసయ్య ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సీఎం కప్ ఖో ఖో పోటీలకు ముస్తాబాద్ విద్యార్థినీ ఎంపిక



**ముస్తాబాద్ ఫిబ్రవరి 21 (జనం సాక్షి)**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముస్తాబాద్ లో 9వ తరగతి చదువుతున్న పుల్లూరి రచన ఇటీవల జరిగిన జిల్లా స్థాయి ఖో ఖో పోటీలలో రాణించి రాష్ట్ర స్థాయి సీ.ఎం కప్ ఖో ఖో పోటీలకు ఎంపికైందని పాఠ శాల వ్యాయామ ఉపాధ్యా యుడు అంకం రాజశేఖర్ తెలిపారు. ఎంపికైన విద్యార్థినీ ని పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎంఈఓ నిమ్మ రాజిరెడ్డి మరియు ఉపా ధ్యాయ బృందం అభినందిం చడం జరిగింది.

## గ్రామంలో ప్రతి వార్డుకు మిషన్ భగీరథ తాగునీరు అందించాలి

**ముస్తాబాద్ ఫిబ్రవరి 21 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలో నీటి ఎద్దడి నివారణ గురించి సమ్మర్ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. గ్రామంలోని నీటి సమస్యల గురించి గల్లి గల్లి తిరిగి ఎక్కడెక్కడ సమస్య ఉన్నదో క్షుణ్ణంగా పరిశీలించి కొత్త లైన్లకు పైపులైన్స్ లీకేజీలు ఉన్న వాటిని సరి చేయడం కోసం ప్రతి వార్డుకు వెళ్లి పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ , గ్రామ కార్యదర్శి మేడం నవ్య డి ఈ పావని ఏ ఈ దివ్య మేడం వాటర్ మెన్స్ కారోబార్ సాయి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది

# రాజ్యాధికారం కోసం మున్నూరు కాపులు ఏకం కావాలి

## ఆర్మూర్ మున్నూరు కాపు కౌన్సిలర్లు



**ఆర్మూర్, ఫిబ్రవరి 21 (జనంసాక్షి):**తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాధికారమే లక్ష్యంగా రానున్న ఎన్నికల్లో మున్నూరు కాపు సామాజిక వర్గం ఏకం కావాలని మున్సిపల్ నూతన కౌన్సిలర్లు అభిప్రాయపడ్డారు. శనివారం ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మున్నూరు కాపు పటేల్ సంఘం (ఎంకెపిఎస్) ఆధ్వర్యంలో నూతనంగా కౌన్సిలర్లుగా గెలుపొందిన ఏడుగురు మున్నూరు కాపు మున్సిపల్ కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాధికారం కోసం మున్నూరు కాపు యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పలుమార్లు ముఖ్యమంత్రి అయ్యే అవకాశాన్ని జారవిడుచుకున్న మున్నూరు కాపు నేతలు ఈసారి ఖచ్చితంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. పార్టీలకతీతంగా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే స్థానానికి మున్నూరు కాపు నేతలు పోటీ చేయాలని, పార్టీలకతీతంగా వారిని మున్నూరు కాపు కుల సంఘాలు మద్దతు తెలిపి గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఈ సందర్భంగా 3వ వార్డు కౌన్సిలర్ యామాద్రి కవితా భాస్కర్, 35వ వార్డు కౌన్సిలర్ సడాక్ వినోద్, 34వ వార్డు కౌన్సిలర్ నర్మే? నవీన్, 12వ వార్డు కౌన్సిలర్ తాటి నీలిమ హనుమాన్లు, 13వ వార్డు కౌన్సిలర్ కొడిగెల మల్లయ్య, 33 వ వార్డు కౌన్సిలర్ బొగడమీది రాణి సుమన్, 9వ వార్డు కౌన్సిలర్ పోచంపాడ్ శ్రీనివాస్ లను ఘనంగా సన్మానించారు. మున్నూరు కాపుల ఐక్యత బలపడాలనీ, సంఘటితంగా రానున్న ఎన్నికల్లో కూడా మున్నూరు కాపుల ఐక్యతను చాటాలనె ఉద్దేశంతో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లను సన్మానించినట్లు మున్నూరు కాపు పటేల్ (ఎంకెపిఎస్) సంఘం అధ్యక్షులు శేఖర్ తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో సంఘం శాశ్వత అధ్యక్షులు గోపు దేవిదాస్, గౌరవ అధ్యక్షులు గుర్తే సాయన్న, కోశాధికారి గజ్జి శ్రీనివాస్, సభ్యులు పెంట జలంధర్ పటేల్, లక్ష్మీ నరసయ్య పటేల్, లెక్చరర్ దేవన్న పటేల్, భోజన పటేల్, లక్ష్మణ్ పటేల్, పవన్ పటేల్, గంగాధర్ పటేల్, నాగేష్ పటేల్, గంగారం పటేల్, నరేందర్ రావు పటేల్, సంగం అనిల్ పటేల్, గజ్జి సాయన్న పటేల్, హనుమాన్లు పటేల్, సురేష్ పటేల్, రాజేశ్వర్ పటేల్, మురళి పటేల్, రవి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ రథానికి రెండు లక్షల 50 వేల రూపాయలు ఆర్థిక సాయం




**ముస్తాబాద్ ఫిబ్రవరి 21 (జనం సాక్షి)**మనిషి బతికున్నన్ని రోజుల కంటే చనిపోయినప్పుడు చివరి మజిలీ కార్యక్రమాలకు సహాయపడాలనుకుని.... మన గ్రామనికి చెందిన గూడ సురేందర్ రెడ్డి,వారి తండ్రి కీర్తి శేషులు.గూడ వెంకట్ రెడ్డి జ్ఞాపకార్థం కరెడ్ల తిరుమల్ రెడ్డి వారి తల్లి తండ్రులు కీర్తి శేషులు కరెడ్ల గుండమ్మ ఎల్లారెడ్డిలు (తల్లిదండ్రుల జ్ఞాపకార్థం) వైకుంఠ రథాన్ని (అంతిమ యాత్ర వాహనం విరాళం కోసం ముందుకు వచ్చారు. రూ.2.50లక్షల విలువ గల వైకుంఠ రథం తయారీ కి ఈ రోజు తయారీ దారు కు విరాళం అందచేశారు. నెల రోజులలో వైకుంఠ రథం అందుబాటులో కి వస్తుంది.గ్రామం లో ఎవరైనా చనిపోతే స్మశాన వాటికకు తీసుకువెళ్లడం ఇబ్బందిగా ఉంటుందని దీనితోపాటు చివరి మజిలీ తమ వంతు సహకారం అందజేయాలని ఉద్దేశంతో వైకుంఠ రథం తయారు చేయించి అందచేస్తామని తెలిపారుఈ సందర్భంగా సర్పంచ్ బొమ్మెనా ఆంజనేయులు మాట్లాడుతూ వారి కుటుంబం అభినందిస్తూ గ్రామంలో ఎవరైనా చనిపోతే స్మశాన వాటిక దూరం ఉండడం వలన అంతిమ సంస్కారానికి చాలా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించి గ్రామ ప్రజల సమస్య పరిష్కరించడానికి వాళ్లు అందిస్తున్న సహకారాన్ని అభినందిస్తూ గ్రామ ప్రజల తరపున ప్రత్యేకమైన

## చివరి మజిలీకి సీతారామ సేవాసదన్ సహకారం

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా గుంజపడుగు మేజర్ గ్రామ పంచాయతీ అయినందున గ్రామంలో ఎవరైనా చనిపోతే మంథనికి వైకుంఠ రథం కోసం సంప్రదించవలసి వస్తుంది.. ఇక అలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని శ్రీ సీతా రామ సేవాసదన్ చైర్మన్ హరిబాబు, వైస్ చైర్మన్ గణపతి ని గ్రామ సర్పంచ్ దండవేన సంధ్య - బానేష్ సంప్రదించగా వారు సహాయం చేస్తామని ముందుకు వచ్చి చివరి మజిలీకి వైకుంఠ రథాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ సీతా రామ సేవాసదన్ వారి సహకారానికి గ్రామ ప్రజల తరపున గుంజపడుగు సర్పంచ్ దండేవేన సంధ్య బానేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**కథలాపూర్, ఫిబ్రవరి 21(జనం సాక్షి)**కథలాపూర్ మండలంలోని పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.శనివారం రోజున కథలాపూర్ మండలం ఊటుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు..

## రిపబ్లిక్‌డే అభిరామ్‌ను సన్మానించిన వైశ్య సేవా కేంద్రం

**కరీంనగర్, ఫిబ్రవరి 21 (జనంసాక్షి):**కరీంనగర్ వైశ్య జాతి ముద్దుబిడ్డ రిపబ్లిక్ డే క్యాంప్ కి ఎంపికైన అక్కినపెల్లి అభిరామ్ కు వైశ్య సేవా కేంద్రం అధ్యక్షులు చిదుర సురేష్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చిన్నప్పటి నుంచి 'అభిరామ్ దేశభక్తి, క్రమశిక్షణ, అంకిత భావం, నిరంతర శ్రమకు నిదర్శన మని రాష్ట్రపతి, ప్రధానమంత్రి , సమక్షంలో రిపబ్లిక్ వేడుకల్లో పాల్గొనడం మన జిల్లాకే కాక రాష్ట్రానికే గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పెద్ది విద్యాసాగర్, కొండతల్లిదండ్రులు అక్కినేపల్లి నాగరాజు శివ జ్యోతి పాల్గొన్నారు.



# కోతుల సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం

### మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలో ప్రజలు నిరంతరం ఎదుర్కొంటున్న కోతుల సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముసుకుల సయేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. కోతుల వల్ల ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఈ సమస్య పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకో నున్నట్లు వారు తెలిపారు. ఇందుకుగాను ప్రత్యేకంగా కొందరు ఉద్యోగులను నియమించాలని ఆలోచిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కోతులను పట్టి సుదూర అటవీ ప్రాంతానికి తరలించడానికి నిరంతరం చర్యలు కొనసాగుతాయని వారు వివరించారు. తమపై ప్రజలు పెట్టుకున్న బాధ్యతలు నెరవేర్చడానికి నిరంతరం కృషి చేస్తామని, మంత్రి శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబుల సహకారంతో ముందుకు వెళ్తామ న్నారు. ప్రజలు తమపై చూపిన నమ్మకం, ఆదరణకు అనుకూలంగా తాము వ్యవహరిస్తామన్నారు.

## ఉత్తమ పాఠశాల అవార్డు పొందిన పోసానిపేట పాఠశాల



**కథలాపూర్, ఫిబ్రవరి 21(జనం సాక్షి)** కథలాపూర్ మండలంలోని స్వచ్ ఏవం హరిత్ విద్యాలయా రేటింగ్ 2025 26 జిల్లా స్థాయి ర్యాంకింగ్లో ఎంపీ యుపిఎస్ పోసానిపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండేటి రవికుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మరియు జిల్లా విద్యాధికారి రాము గారి నుండి అవార్డును స్వీకరించడం జరిగింది ఈ అవార్డు పోసానిపేట పాఠశాల గుర్తింపు తెచ్చి విద్యార్థినీ విద్యార్థుల యొక్క స్వచ్ఛతను ప్రగతికి చిహ్నంగా నిలుస్తుందని ప్రధానోపాధ్యాయులు రవికుమార్ పేర్కొన్నారు ఈ అవార్డు గ్రామానికి గ్రామాన్ని జగిత్యాల జిల్లాలో మొదటి స్థానంలో నిలిపిందని దీనికి కృషిచేసినఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన ఎలుకలపెల్లి పాఠశాల



**గోదావరిఖని, జనంసాక్షి :**పాఠశాలల్లో పచ్చదనం,పరిశుభ్రతలను పెంపొందించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్ (ఎస్హెచ్వీఆర్) కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థలలో ఆరు ప్రధాన అంశాలకు సంబంధించి 60 ప్రశ్నలు సూచికను రూపొందించింది. దీనిలో స్వచ్ఛమైన నీరు పరిశుభ్రతతో కూడిన శౌచాలయాలు పాఠశాలలోని పచ్చదనం మొదలైన అంశాలను పరిశీలించి ఉత్తమ స్కోరు అందిస్తుంది. ఎస్ హెచ్ వి ఆర్ లో జిల్లా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొంది యుపిఎస్ ఎల్కలపల్లి పాఠశాల, మండలం పాలకుర్తి జిల్లా పెద్దపల్లి ,తెలంగాణ రాష్ట్రంలోని రెండు వేల పైగా పాఠశాలతో పోటీపడి తెలంగాణలోని మొదటి 20 ఉత్తమ ఎస్ హెచ్ వి ఆర్ పాఠశాలలో ఒకటిగా నిలిచి జాతీయస్థాయిలో నామినేట్ కావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ,జిల్లా విద్యాధికారి శారద జిల్లా ఏఎమ్ఓ షేక్, పాలకుర్తి మండల విద్యాధికారి విమల, కన్నాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కమలాకర్ రావు యుపిఎస్ ఎల్కలపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నారాయణను, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను, విద్యార్థిని, విద్యార్థులను అభినందించడం జరిగింది. జాతీయస్థాయిలో కూడా పాఠశాల ఉత్తమ స్వచ్ఛ పాఠశాలగా ఎంపిక కావాలని అందరూ ఆకాంక్షించడం జరిగింది.

## ముగిసిన మొదటి విడత వార్డు మెంబర్ల శిక్షణ



**బోధన్, ఫిబ్రవరి 21 ( జనంసాక్షి ) :** బోధన్ మండల పరిషత్ కార్యాలయంలో గత ఐదు రోజుల నుండి వార్డు మెంబర్లకు అందిస్తున్న శిక్షణ శనివారంతో ముగిసింది. ఈ మేరకు శిక్షణ పొందిన వార్డు మెంబర్లకు బోధన్ ఎంపీడీవో కిషోర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కిషోర్ మాట్లాడుతూ, వార్డ్ మెంబర్లు తీసుకున్న శిక్షణ ద్వారా గ్రామ అభివృద్ధి కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను పూర్తిగా అవగతం చేసుకొని ప్రజా సమస్యల పరిష్కారంకు కృషి చేయాలని ఎంపీడీవో కిషోర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ యెల్లం వేణు, కార్యదర్శులు అల్లం ప్రభు గంగాధర్, ఎస్ గంగాధర్, శిక్షణ పొందిన వార్డు మెంబర్లు తదితరులు ఉన్నారు.

# బాల్యవివాహాలు చేయడం చట్టరిత్యా నేరం

## కోఆర్డినేటర్ స్వప్న




**బోధన్, ఫిబ్రవరి 21 ( జనంసాక్షి ) :** బాల్య వివాహాలు చేయడం చట్టరిత్యా నేరమని డిహెచ ఈడబ్ల్యు జిల్లా కోఆర్డినేటర్ స్వప్న స్పష్టం చేశారు. శనివారం జిల్లా మహిళ శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల శాఖ ఐసిపిఎస్, ఐసిడిఎస్ సాలూర ఆధ్వర్యంలో సాలూర మండల స్థాయి గ్రామపంచాయతీ కార్యదర్శులకు బాల్య వివాహాల నిరోధక చట్టం 2006పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కోఆర్డినేటర్ స్వప్న మాట్లా డుతూ, బాల్యవివాహాల చేయడం మరియు ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని, బాల్యవి వాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. బాలికలకు 18సంవత్సరాలు బాలురకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేయాలని సూచించారు. బాల్య వివాహాల వలన కలిగే అనర్థాల గురించి వివరించారు. బేటి బచావో బేటి పడావో, గర్భస్త్ర శిశువులింగ నిర్ధారణ నిషేధ చట్టం, లైంగిక వేధింపులు, గృహహింసల పై అవగాహన కల్పించారు. మహిళా చట్టాలు, ఆపద సమయంలో ఎవరిని సంప్రదించాలని హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి తదితర అంశాలపై వివరించారు. ఐసిపిఎస్ చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ బాబు మాట్లాడుతూ, బాలల హక్కుల గురించి అదే విధంగా టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి వివరించడం జరిగింది. కార్యక్రమంలో సాలూర ఎంపీడీవో శ్రీనివాస్, ఐసీడీఎస్ సూపర్వైజర్ గంగ వేణి, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నతులుగా ఎదగాలి

## కౌన్సిలర్,దూడం రజని శ్రీనివాస్



**సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 21 (జనం సాక్షి)**సిరిసిల్లలోని నెహ్రూ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశము ప్రధానోపాధ్యాయులు వాసాల హరిప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థుల ప్రగతి,విద్యార్థుల ప్రదర్శనలు, విద్యార్థులకు భాషా, గణితంలో తోడ్పాటు మొదలగు అంశాలు చర్చించారు. అనంతరం నూతనంగా ఆరో వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైన దూడం రజని-శ్రీనివాస్ లను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులపై శ్రద్ధ పెట్టాలని, పిల్లలకు అర్థమయ్యే విధంగా బోధించాలన్నారు. ప్రతి విద్యార్థి చదువుపై దృష్టి పెట్టి భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని, తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్, డి, సి,-చైర్ పర్సన్ అరికాల లావణ్య, వైస్-చైర్మన్ బొజ్జ సత్యనారాయణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్‌రావు, కల్వకుంట్ల కవితలను

## కలిసిన బేడ బుడగ జంగం-జన సంఘం నాయకులు

**హుజూరాబాద్, ఫిబ్రవరి 21(జనం సాక్షి ) :**మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావును శనివారం హైదరాబాద్‌లో బేడ బుడగ జంగం-జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు మర్యాదపూర్వకంగా కలిశారు. త్వరలో తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జరగబోతున్న నేపథ్యంలో పలు సమస్యలను హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లినట్లు, ఎమ్మెల్యే హరీష్‌రావు సానుకూలంగా స్పందించి త్వరలో అసెంబ్లీలో సమస్యలు ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారని సిరిపాటి వేణు తెలిపారు. అలాగే తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బేడ బుడగ జంగాల సమస్యలను వివరిస్తూ వినతి పత్రం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్‌రావుకు, జాగృతి అధ్యక్షురాలు కవితకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం-జన సంఘం నాయకులు మోతె సుమన్, ఉద్యోగ సంఘం సభ్యుడు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# క్రమశిక్షణ,నిబద్ధతతో ప్రజల మన్ననలను పొందేలా పని చేయాలి



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 21 (జనం సాక్షి);**శనివారం జిల్లా పోలీస్ కార్యాలయ అవరణలోని పరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్,సివిల్,హోమ్ గార్డ్ సిబ్బందికి వీక్లీ పరేడ్ నిర్వహించడం జరిగింది.పరేడ్ లో భాగంగా సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్ లను అదనపు ఎస్పీ చంద్రయ్య పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ....పోలీస్ అధికారులు, సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ప్రతిరోజు ఉదయాన్నే కనీసం ఒక అరగంట వ్యాయామం,నడక ఏదో ఒకటి చేయాలని,సాధ్యమైనంత వరకు బయట ఆహారం తినడం మానివేయాలన్నారు.రెగ్యులర్ గా హెల్త్ చెకప్ చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి క్రమశిక్షణ,యూనిటీగా ఉండడం, ఫిజికల్ ఫిట్నెస్ కి ఉపయోగపడుతుందన్నారు.క్రమశిక్షణతో డ్యూటీలు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందేలాగా పనిచేస్తూ పోలీస్ శాఖకి, జిల్లాకి మంచి పేరు తెచ్చేలాగా పని చేయాలనిఅన్నారు.సిబ్బందికి ఏదైనా సమస్య వుంటే ఎప్పుడైనా తనను కలుసుకొని తమ సమస్యను తెలియజేసుకోవచ్చని అన్నారు.ఈ పరేడ్ లో ఆర్.ఐ లు సి.ఐ లు కృష్ణ, మధుకర్,యాదగిరి, రమేష్,ఎస్.ఐ లు కిరణ్ కుమార్, సాయి కిరణ్, జునైద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## జడ్జి దుర్గం గణేష్



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 21(జనంసాక్షి) :** ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. శనివారం మండల న్యాయ సేవాదికారా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని గట్టేపల్లి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందాలని, చట్టాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పలు గ్రామాలలో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో కుటుంబ తగాదాలు, ఆస్తి తగాదాలు కు సంబంధించి సుల్తానాబాద్ కోర్టులో న్యాయసేవాధికార సంస్థ ను సంప్రదించినట్లయితే తగు న్యాయ సహాయం అందిస్తామని అన్నారు. రాజీ మార్గంలో ఇరు వర్గాల కేసులను లోక్ అదాలత్ లలో పరిష్కరించు కోవచ్చిని తెలిపారు.. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, న్యాయవాది కోడం అజయ్, సర్పంచ్ దేవేందర్, ఉప సర్పంచ్ గుర్రం రేణుక, గ్రామ కార్యదర్శి మీనా, వార్డు సభ్యులు లక్ష్మణ్, సంతోష్, రమేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హైదరాబాదులో జరిగే సీఆర్పీల ఆత్మీయ సమ్మేలానానికి కదలిరండి

### ఏఐటీయూసీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్

### కడారి సునీల్ పిలుపు



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 21(జనంసాక్షి) :** రాష్ట్రవ్యాప్తంగా సీఆర్పీలు ఎలాంటి చట్టబద్ధ హక్కులకు కనీస వేతనాలకు క్వాలిఫై ఉన్న రెగ్యులరైజ్ కు నోచుకోక బానిసలుగా జీవిస్తు వెట్టిచాకిరిలో మునిగిపోతున్న సీఆర్పీల సమస్యల పరిష్కారానికి భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేయడానికి 22 న,హైదరాబాద్ ఏఐటీయూసి కార్యాలయంలో జరుగు సిఆర్పిల ఆత్మీయ సమ్మేళన సమావేశానికి హాజరుకావాలని కడారి సునీల్ పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కామ్రేడ్ కూ ణంనేని సాంబశివరావు జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడా వెంకటరెడ్డి జాతీయ సిపిఐ కార్యదర్శి కామ్రేడ్ పల్లా వెంకట్ రెడ్డి తెలంగాణ సిపిఐ సెక్రటేరియట్ మెంబర్ కామ్రేడ్ కాలవేన శంకర్ శాసనమండలి సభ్యులు కామ్రేడ్ నెల్లికంటి సత్యం ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎస్ బాలరాజు కార్యదర్శి కామ్రేడ్ నరసింహ హాజరై సమస్యలపై చర్చిస్తారని అధిక సంఖ్యలో సీఆర్పీలు హాజరుకావాలని కడారి సునీల్ విజ్ఞప్తి చేశారు.

# మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్టును ఖండించిన లోక బాపురెడ్డి



**కథలాపూర్, ఫిబ్రవరి 21(జనం సాక్షి)** కథలాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీ ఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి లోక బాపు రెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు .మంచిర్యాల జిల్లా క్యాతన్ పల్లి మున్సిపల్ లో ప్రజలు బీ ఆర్ ఎస్ ను గెలిపించి స్పష్టమైన తీర్పు ఇచ్చిన మంత్రి వివేక్ అడ్డదారిలో గెలిచేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పోలీసులు సైతం కాంగ్రెస్ నేతల కను సన్నల్లో పనిచేయడం అధికార పార్టీకి వత్తాసు పలకడం దుర దృష్టకరమన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి తప్పుడు కేసులు పెట్టి సుమన్ ను అరెస్టు చేయడం జరిగిందన్నారు. కొందరు అధికారులు అధికార పార్టీకి వత్తాసు పలుకుతూ తప్పుడు కేసులు బనాయిస్తూ అరెస్టు చేయడం దుర్మార్గం అని అన్నారు. వెంటనే బాల్క సుమన్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# విజయవంతంగా ముగిసిన ఉప సర్పంచ్, వార్డు సభ్యుల శిక్షణ తరగతులు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల పరిషత్ కార్యాలయంలో రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు 2026 నందు గెలుపొందిన ఉపసర్పంచ్ లు, వార్డు సభ్యులు ఈనెల 17 నుంచి 21 వరకు ఐదు రోజులపాటు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, ఇతర కార్యక్రమాలపై నిర్వహించిన శిక్షణ తరగతులు శనివారంతో విజయవంతంగా మూసాయి. శిక్షణ అనంతరం ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు ఎంపీడీవో ప్రియాంక, ఎంపీఓ సౌమ్య ల చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు.గ్రామపంచాయతీ చట్టంపై ప్రత్యేకంగా శిక్షణ పొందిన మంథని మండలం మల్లేపల్లి పంచాయతీ కార్యదర్శి పిడుగు రవి, రామగిరి మండలం ఆదివారంపేట పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, కమాన్ పూర్ మండలం గుండారం, నాగారం పంచాయతీ కార్యదర్శులు బచ్చల ప్రసాద్, రామ్మోహన్ లు ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులకు గ్రామపంచాయతీ చట్టం పై అలాగే పాలకవర్గ సభ్యుల అధికారాలు విధులు బాధ్యతలపై ఐదు రోజులపాటు శిక్షణ అందించారు.

# వార్డు అధికారులకు మున్సిపల్ కమిషనర్ సన్మానం

**హుజూరాబాద్, ఫిబ్రవరి 21 (జనం సాక్షి):** హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో వంద శాతం ఆస్తి పన్ను వసూలు చేయడంలో కృషి చేసిన వార్డు అధికారులు ఖలీల్ మహమ్మద్, ఏల్పుల బాపు, బండ మోహన్‌లను శనివారం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్ సయ్యద్ సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రావుల భూపాల్?రెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఇల్లందుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఐదు గ్రామాలకు తాత్కాలిక రోడ్డును వేయాలని

### సబ్ కలెక్టర్ కు ఎరాజ్ పల్లి సర్పంచ్ వినతి

**బోధన్, ఫిబ్రవరి 21 ( జనంసాక్షి ) :**

బోధన్ పట్టణం షుగర్ ఫ్యాక్టరీ నుండి రాజీవ్ నగర్ తండా వెళ్లేదారిలో గల రైల్వే అండర్ బ్రిడ్జి పనుల వల్ల ఐదు గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అందువల్ల తాత్కాలిక రోడ్డును ఏర్పాటు చేసి గ్రామస్తులకు ఉపశమనం కలిగించాలని కోరుతూ శనివారం ఎరాజ్ పల్లి సర్పంచ్ దేవిదాస్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో కు వినతి పత్రం అందించారు. రైల్వే అండర్ బ్రిడ్జి పనులను వేగంగా చేయడంతో పాటు ఐదు గ్రామాల ప్రజలు వెళ్లేందుకు తాత్కాలికంగా మొరం రోడ్డుతో రహదారిని ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ మేరకు స్పందించిన సబ్ కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.

**సింగిల్ ఫేస్ విద్యుత్ గురించి డిఈని కలిసిన గ్రామస్తులు**

అలాగే గ్రామంలోని మితాపూర్ హనుమాన్ మందిర్ లో సింగల్ ఫేస్ విద్యుత్ గురించి బోధన్ డిఈ ముక్తార్ ను సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు కలిశారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరలో హనుమాన్ మందికి సింగల్ ఫేస్ విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. గ్రామం తరపున డీఈని గణాంగా సన్మానం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ దాస్ గౌడ్ ఉపసర్పంచ్ పవన్ రెడ్డి మాజీ సర్పంచ్ చిన్నోలం పెద్ద ముత్తెన్న మాజీ ఎంపీటీసీ గోపాల్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు సాయి రెడ్డి, బేగరు శీను సాయిలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## తండ్రి పేరు పెట్టుకోవడం కాదు..

# పేరు ఎలా వచ్చిందో ఆలోచించాలే..!

- బాల్క సుమన్‌కు తెలంగాణ ప్రజలు అండగా నిలుస్తరు
- క్యాతన్‌పెల్లి ఘటనపై రాహుల్ గాంధీ జవాబు చెప్పాలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మంథని, ( జనంసాక్షి) :**

ఆనాడు రాజ్యాంగాన్ని అవమానపర్చిన ఇందిరమ్మ రోజులను మళ్లీ సీఎం రేవంత్ సర్కార్ చూపిస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ 11వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ భీమా గౌడ్ కుటుంబసభ్యులను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, కోరుకంటి చందర్‌తో కలిసి ఆయన పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్యాతన్ పల్లిలో మెజార్టీ సాధించి చైర్మన్‌గా ప్రమాణ స్వీకారాన్ని సీఎం, స్థానిక ఎమ్మెల్యేలు కుట్ర పూరితంగా అడ్డుకున్నారని ఆయన అన్నారు. రాజ్యాంగం పట్టుకుని సంవిధాన్ బచావో అంటూ దేశమంతా తిరుగుతున్న రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే తన పేరు వెనుక తండ్రి పేరు పెట్టుకోవడం కాదని, ఆ పేరు ఎలా వచ్చిందని ఆలోచన చేయాలన్నారు. ఆయన తండ్రికి గుడిసెల వెంకటస్వామి అని పేరు వస్తే ఈయన మాత్రం గుడిసెలు తొలగిస్తున్నాడని విమర్శించారు. అధికారం మారితే పోలీసుల్లో మార్పు వస్తుందని, ఊసరవెల్లిలా పోలీసులు దిగజారి ప్రవర్తిస్తున్నారని ఆయన అన్నారు. అలాగే సింగరేణి అధికారులు సైతం కాంగ్రెస్ కండువాలు కప్పుకుని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఏ పని చెప్పితే ఆ పని చేస్తున్నారని, వాళ్లను ఏనాటికి వదిలిపెట్టేది లేదన్నారు. ప్రజాసంక్షేమం, సుభిక్షమైన తెలంగాణ రాష్ట్రమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ పని చేస్తుందని, పదేళ్ల కాలంలో ఏనాడు ప్రజలను ఇబ్బంది పెట్టలేదన్నారు. అధికారం ఉందికదా అని ఏమైనా చెయవచ్చునుకోవద్దని, లక్షలాది మందిగా తరలివస్తామని ఆయన హెచ్చరించారు. క్యాతన్‌పల్లిలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న విషయాన్ని రాహుల్ గాంధీ కళ్లు తెరిచి చూడాలన్నారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు తెలంగాణ ప్రజలంతా అండగా ఉన్నారనే విషయాన్ని మర్చిపోవద్దన్నారు. అయితే మున్సిపల్ ఎన్నికల్లో పొత్తుకు కట్టుబడి ఉన్న సీపీఐ పార్టీ పోరాట పటిమకు నిదర్శమని ఆ పార్టీనాయకులను ఆయన అభినందించారు.





## చైర్మన్ దంపతులను సన్మానించిన

## బోధన్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు

బోధన్, ఫిబ్రవరి 21 ( జనంసాక్షి ) :

బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ దంపతులను శనివారం బోధన్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. బోధన్ మున్సిపల్ చైర్మన్ గా రెండవసారి ఎన్నిక అయిన తూము పద్మ శరత్ రెడ్డి లను బోధన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారం స్వామి, ప్రధాన కార్యదర్శి నల్వాల కృష్ణ, సహాయ కార్యదర్శి వినాయక రాజు, గౌరవ అధ్యక్షులు బండారి సాయిలు, ప్రతినిధులు బలరామరాజు, రాజేష్, రమేష్ లతో పాటు రవికుమార్, శివ, సమీర్, అశోక్, జగన్, బలరాం నాయక్, రాజశేఖర్ తదితరులు ఘనంగా సన్మానించారు.

# ఎగువ మానేరు లోకి మల్లన్న సాగర్ నీరు

**గంభీరావుపేట ఫిబ్రవరి 21 (జనంసాక్షి):**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్ పత్రికా సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ ఎగువ మానేరు కింద సాగు అయ్యే పంట భూములకు సంబంధించి నీటి ఎద్దడిని ఎదుర్కోవడానికి సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి విజ్ఞప్తి చేసి మల్లన్న సాగర్ ద్వారా ఎక్కువ మానేరుకి నీటిని విడుదల చేసి ఎగువ మానేరు కింద ఉన్నటువంటి రైతుకులకు ఆదుకోవాలని విజ్ఞప్తి చేయగా వెంటనే స్పందించిన మంత్రివర్యులు ఎస్ ఈ కి ఫోన్లో సంప్రదించి మల్లన్న సాగర్ నుంచి నీటి విడుదల చేయాలని చెప్పడంతో రైతుల దృష్ట్యా ముందస్తుగా స్పందించి రైతులకు అండగా నిలిచిన సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కి ఉత్తంకుమార్ రెడ్డి కి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రైతుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్యేని సన్మానించిన నాయకులు

**జనం సాక్షి రాయికల్:**

మండలంలోని భూపతీపూర్ గ్రామ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం జగిత్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్వామివారిని దర్శించుకుని వేములవాడ అర్చకులు వేముగంటి గిరిధరాచార్యులు, ఆలయ అర్చకులు కాకుస్తం వెంకటకృష్ణ, వెంకటరమణ సమక్షంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉపసర్పంచ్ సంజీవచారి నాయకులు మహేందర్ గౌడ్, చంద్రశేఖర్,శేఖర్ రెడ్డి, లక్ష్మీనారాయణ,ముత్యం రెడ్డి, హరీష్ వార్డ్ మెంబెర్స్ పృథ్వీ, రాము ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని జ్ఞాపిక సాలువాతో సన్మానించారు.






## ఎల్లారెడ్డిపేటలో మొదటి రోజే

## విజయవంతమైన గొర్ల, మేకల అంగడి

**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 21,(జనంసాక్షి) :**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గ్రామపంచాయితీ సర్పంచ్ ఎలగందుల నర్సింలు, ఉపసర్పంచ్ బందారపు బాల్‌రెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గం, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సాబేర బేగంలు శనివారం గొర్ర్ల, మేకల అంగడి ప్రారంభించారు. వివిధ గ్రామాల నుండి మేకలు, గొర్రెలు వ్యాపారస్తులు తీసుకోవచ్చారు. మొదటి రోజే దాదాపు ఐదు లక్షల లావాదేవిలు జరిగాయి. మండల ప్రజలు ఎల్లారెడ్డిపేటలో మేకల, గొర్ల అంగడి నిర్వహించడం చాలా సంతోషకరమని క్రయా, విక్రయ దారులు తమకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. మండలంలో సానుకూల ధరలకు మేకలు, గొర్ర్లు మొదటి రోజే దొరకడం సంతోషకరమన్నారు. ఈ అంగడికి వచ్చేవారందరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. వేసవి కాలం ఉన్నందున నీటి సౌకర్యం కూడా కల్పిస్తామని సర్పంచ్ ఎలగందుల నరసింహులు తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి లక్ష్మణ్‌రావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, వంగ గిరిధర్‌రెడ్డి, షేక్ గౌస్, షేక్ మహబూబ్, ఎడ్ల సందీప్, బండారి బాల్‌రెడ్డి, సద్ది లక్ష్మారెడ్డి, గాండ్ల అంజనేయులు, అంగూరి ప్రవీణ్, మిర్యాల్‌కర్ చందు, సద్ది లక్ష్మారెడ్డిలు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటాన్ని బహుకరణ



**మంథని, ( జనంసాక్షి) :**

పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ గ్రామ సర్పంచ్ గా ఇటీవల గెలుపొందిన రంగు సత్యనారాయణ గౌడ్ కి స్థానిక 7వ వార్డు సభ్యుడు పంజా సాయిరాం గౌడ్ తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటాన్ని స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయం లో బహుకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్యాల మహేష్ గౌడ్ , గుండారం ఉపసర్పంచ్ అంబీరు రాజేందర్ , కమాన్ పూర్ 9 వ వార్డు మెంబర్ పచ్చునూరి రాజ్ కుమార్ లు పాల్గొన్నారు.

## బిజిగిరి షరీఫ్ గ్రామంలోని ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎం ఆర్ ఓ

**జమ్మికుంట, ఫిబ్రవరి 21 (జనంసాక్షి):**

జమ్మికుంట మండలం బిజిగిర్‌షరీఫ్ గ్రామం లోని ఉన్నత పాటశాలలో జరిగిన పేరెంట్, టీచర్ సమావేశానికి శనివారం జమ్మికుంట మండల ఎం ఆర్ ఓ నల్ల వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అలాగే 10వ తారగతి విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ కనపర్చాలని వారిని కోరారు.అనంతరం ఉన్నత పాటశాలకు ఆర్ ఓ,ప్రీ ప్రైమరీ పాఠశాలను సంధర్శించి విద్యార్థులకూ కుర్చీలు బహుకరించారు.ఈ సమావేశానికి పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచి, వార్డు సభ్యులు,ఎం ఈ ఓ తదితరులు హాజరయ్యారు.



# ఐతరాజ్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాల లో ఫుడ్ ఫెస్టివల్



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 21(జనంసాక్షి) :** మండలంలోని ఐతురాజు పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. మొత్తం 70 రకాల వంటకాలను చేసి, వాటిని చిట్టీలలో రాసి లాటరీ తీశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎవరికి ఏ వంటకం వస్తే వాళ్ళు ఆ వంటకంను ఇంటివద్ద తయారు,చేసి తీసుకువచ్చారు. సేమ్యా ఉక్మా ,పూరి, ఉక్మా,గులాబ్ జామ్, పునుగులు, నువ్వుల లడ్డు, సిరా, ఆలూ బజ్జీ, సొరకాయ గారెలు,పరమాన్నం,అటుకులు, పాప్ కార్న్, కంద గడ్డ, పల్లీ పట్టీలు,బూరెలు,టమాటా రైస్,సెనగలు,పుట్నాల లడ్డూ ,చపాతీ,మిర్చి బజ్జీ,బీట్ రూట్ హల్వా,బొంది లడ్డూ, దాబాల్మా మీట, పాయసం, పులిహోర , మక్క గారెలు , డ్రై ఫ్రూట్ లడ్డూ , గుడాలు, బెల్లన్నం, మినుప వడలు , బోండా , సగ్గు బియ్యం పాయసం,పకోడీ, స్వీట్ కార్న్, బాదుషా, చేగోడీలు,ప్యాలాల లడ్డు, పాలక్ పకోడీ తదితర సంప్రదాయ వంటకాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్ హాజరై మాట్లాడుతూ, ఈ ప్రపంచం లో ఏ జీవి కూడా ఆహారం తీసుకోకుండా జీవించలేదు అందుకే అన్నం పర బ్రహ్మ స్వరూపం అన్నరు పెద్దలు అంటే ఆహారం అనేది సాక్షాత్తు పరబ్రహ్మ యొక్క రూప మని తెలిపారు.అన్నం బ్రహ్మేతి వ్యజానాత్ అని కూడా చెప్పబడింది,అంటే ఆహారమే బ్రహ్మ అని మన ఉపనిషత్తుల్లో ఆహారానికి అంతటి ప్రాధాన్యత ఇవ్వబడిందన్నారు.ఫుడ్ ఫెస్టివల్ యొక్క ముఖ్య ఉద్దేశము ఏమిటి అంటే నేటి సమాజంలో పిల్లలు ఆరోగ్యంగా ఉండడానికి ఏ విధమైన ఆహార పదార్థాలను తయారు చేసుకోవాలి జంక్ ఫుడ్ వలన జరిగేటువంటి అనర్థాలను వివరించడం దీని యొక్క ఉద్దేశమన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ బృందానికి సర్పంచ్ దీకొండ భూమేష్ అభినందనలు తెలిపారు.ఇప్పటికే మన పాఠశాల జిల్లాలో ఐదవ స్థానం లో ఉండడం గొప్ప విషయం అని , రానున్న రోజుల్లో మొదటి స్థానం లో నిలపడానికి ఉపాధ్యాయులకు తన సహకారం తప్పక ఉంటదని అందుకు తల్లిదండ్రులు కూడా సహకరించాలన్నారుఅంతకు ముందు పేరెంట్ మీటింగ్ నిర్వహించారు. సర్పంచ్ దంపతుల పెళ్లి రోజు కావడం తో ఉపాధ్యాయులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు , విద్యార్థులు తాము తెచ్చిన వంటకాలను ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయురాలు పి రజని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ దాసరి మధుసూదన్ రెడ్డి , అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ దండవేణి స్వప్న , ఉపాధ్యాయులు డి రవీందర్, ఎన్ శ్రీలత ,ఎం వెంకటస్వామి,టి తిరుపతి రావు,అంగన్ వాడి ఉపాధ్యాయులు డి శ్రీలత,ప్రి ప్రయిమరి పాఠశాల ఉపాధ్యాయురాలు కె అనూష తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు బొప్పాపూర్ క్రీడాకారిణి

**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 21,(జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని బొప్పాపూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన డి. శృతిక అనే విద్యార్థిని జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పిడి అక్బర్ శనివారం తెలిపారు. ఫిబ్రవరి మొదటి వారంలో నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లిలో జరిగిన తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ అండర్ 16 బాలికల వాలీబాల్ విభాగంలో ప్రతిభ కనబరచడం జరిగిందన్నారు. ఫిబ్రవరి 12 నుంచి 20 వరకు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం మగ్గిడిలో జరిగినటువంటి సబ్ జూనియర్ క్యాంపులో కూడ అత్యంత ప్రతిభ కనబరచడం జరిగిందన్నారు. దాంతో రాష్ట్రస్థాయి నుండి జాతీయ స్థాయికి ఎంపికవ్వడం జరిగిందని పశ్చిమ బెంగాల్‌లో ఈ నెల 24 నుంచి మార్చి 1 వరకు జరుగు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయిందని పిడి అక్బర్ తెలిపారు. వాలీబాల్‌లో జాతీయ స్థాయికి ఎంపికైన శృతికను ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.




# చాలీచాలని గదుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 21(జనంసాక్షి) :** మండలం లోని, గర్రెపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చాలీచాలని గదులతో నడుస్తోందని గర్రెపల్లి వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పడాల రవిందర్ గౌడ్ అన్నారు. శనివారం గర్రెపల్లి గ్రామంలో గర్రెపల్లి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది .ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గర్రెపల్లి వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పడాల రవిందర్ గౌడ్ హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుట్టూ పక్కల గ్రామాలైన భూపతిపూర్, బొంతకుంటపల్లి, గొల్లపల్లి, సాంబయ్యపల్లె, నారాయణరావు పల్లె, దుబ్బ పల్లె,ఐతరాజు పల్లె, నర్సయ్య పల్లె, భూరహీమియాపేట్, సుల్తాన్ పూర్ గ్రామాల ప్రజానీకానికి ఏకైక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉండడంతో వైద్య సేవల కోసం అక్కడకు వచ్చే రోజువారి అవుట్ పేషెంట్ల సంఖ్య గణనీయంగా పెరుగు తోందని ఆయన అన్నారు, వైద్య పరీక్షలు చేయించుకునేందుకు వచ్చే వాళ్ళ నిరీక్షిం చేందుకు అవసరమైన వేయిటింగ్ హాల్ లేకపోవడంతో రోగులు ఆసుపత్రి ప్రవేశ ద్వారం వద్దే ఉండాల్సి వస్తుంది. అయితే ప్రధానంగా గర్భిణులను ఎగ్జామ్ చేసే గదిలేకపోవడంతో తాత్కాలికంగా చిన్న గదిలోనే వైద్యులు వాటిని నిర్వహిస్తున్నారు. చాలీచాలని గదుల్లో నిర్వహిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన గదులు నిర్మించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.అంతేకాక గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అప్ గ్రేడ్ చేయాలని చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# నూతన కౌన్సిలర్లను సన్మానించిన ఆటో యూనియన్ నేతలు!!

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 21(జనంసాక్షి) :** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా, సిద్ధ తిరుపతి భారీ మెజార్టీతో విజయం సాధించారు. అంతేకాకుండా 14వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో, శనివారం పూసాల రోడ్డు ఆటో యూనియన్ నేతలు సిద్ధ తిరుపతిని, వేగోళం పద్మ అబ్బయ్య గౌడును శాలువతో ఘనంగా సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరిద్దరి గెలుపు రేపటి అభివృద్ధికి నాంది పలుకుతుందని, 13, 14 వార్డులు అభివృద్ధి పథంలోకి వెళ్తాయని వారు తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# అంతటి పుష్పలతను సన్మానించిన వేగోళం కరుణాకర్ గౌడ్ దంపతులు!!



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 21(జనంసాక్షి) :** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పదవ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా భారీ మెజార్టీతో గెలుపొంది మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గా ఎన్నికైన అంతటి పుష్పలతను శనివారం వేగోళం కరుణాకర్ గౌడ్ దంపతులు అంతటి పుష్పలత నివాసంలో శుభాకాంక్షలు అభినందనలు తెలిపిన అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వేగోళం కరుణాకర్ గౌడ్ మాట్లాడుతూ అంతటి పుష్పలత వైస్ చైర్ పర్సన్ గా నియామకం కావడంతో సుల్తానాబాద్ మున్సిపల్ మరింత అభివృద్ధి చెందుతుందని, సుల్తానాబాద్ ను జిల్లాలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతారని తద్వారా అన్ని రంగాల్లో,అభివృద్ధి చెందుతుందని తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# ముగిసిన,ఐదు రోజుల వార్డు సభ్యుల శిక్షణ



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 21(జనంసాక్షి) :** ఐదు రోజుల వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసిందని ఎంపీడీవో దివ్యదర్శనరావు తెలిపారు.మొదటి బ్యాచ్లో 14 గ్రామాల కు చెందిన 122 మంది వార్డు సభ్యులు ఐదు రోజులపాటు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారని,ఈ శిక్షణా కార్యక్రమంలో గ్రామపంచాయతీ కి సంబంధించిన విధులు గ్రామపంచాయతీకి వచ్చే నిధులు వార్డు సభ్యుల బాధ్యతలు మొదలగు విషయాలపై సమగ్రంగా శిక్షణ ఇచ్చారు.చివరి రోజు ముఖ్య అతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి దివ్యదర్శన్ రావు హాజరు అయి ఈ సందర్భంగా ఎంపీడీవో దివ్య దర్శన్ రావు,మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో తెలుసుకున్న విషయాలన్నింటినీ గ్రామాల అభివృద్ధి కొరకు వార్డు సభ్యులు ఉపయోగించాలని గ్రామపంచాయతీ పాలనలో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వము నుండి వచ్చే సంక్షేమ పథకాలు ప్రతి పేద వ్యక్తికి అందేలా వార్డు సభ్యుల బాధ్యత తీసుకోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి తోనే దేశం అభివృద్ధి చెందుతుందని గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని, గ్రామంలోని ప్రతి వార్డులో ఉన్న సమస్యలు గ్రామపంచాయతీ గ్రామసభలో చర్చించి పరిష్కారం చూపాలని తెలిపారు.శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా శిక్షణకు హాజరైన వార్డు సభ్యులను ఉపసర్పంచులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కాట్నపల్లి పంచాయతీ అధికారి మౌనిక ,సర్పంచ్ ఓగుల పూజ, శిక్షకులు సాగర్ ,రణధీర్ ,శివ,సురేష్, సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



### ఈనెల 23న గాగిరెడ్డిపల్లేలో

## మల్లికార్జున స్వామి జాతర..

### భక్తులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలన్న యాదవ సంఘం నాయకులు..

**చిగురుమామిడి ఫిబ్రవరి 21 (జనంసాక్షి):**
మండలంలోని గాగిరెడ్డిపల్లె గ్రామంలో ఈనెల 23న సోమవారం శ్రీ యాలాల మల్లికార్జున స్వామి జాతరను యాదవ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నట్లు జాతర నిర్వాహకులు దొంతరవేణి వెంకన్న యాదవ్,చేన్నవేని మల్లయ్యలు తెలిపారు. 22ఆదివారం సాయంత్రం ఆలయం చుట్టూ బండ్లు తిరుగుట,23న ఒగ్గు పూజారులచే స్వామివారి కల్యాణ మహోత్సవం,మల్లన్న పట్నాలు,బోనాలు చెల్లించుట శివసత్తుల పూనకాలచే జాతరను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున హాజరై జాతరను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు చెన్నవేని అజెయ్, చెన్నవేని సతీష్,దొంతరవేణి రాజయ్య, ముక్కెర కొమురయ్య, ముక్కెర హరీష్,చెన్నవేని సతీష్,తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ నేతల అబద్ధపు ప్రచారాలు

వేములవాడ(జనంసాక్షి):వేములవాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక, ఉనికి కోసం పాకులాడుతున్న బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలు హాస్యాస్పదమని వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ తీవ్రంగా ఖండించారు. ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిన ఆ పార్టీ నాయకులు, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి చేస్తున్న రాజకీయం పట్ల ప్రజలు విసుగు చెందారని ఆయన ధ్వజమెత్తారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం ఉన్న నాయకులు, ఏనాడో కాలం చెల్లిన పార్టీలో ఎలా ఉంటారని ప్రశ్నిస్తూ, ప్రజా క్షేత్రంలో ఉండి పని చేయాలనే ఉద్దేశంతోనే ఎందరో నాయకులు కాంగ్రెస్ గూటికి చేరుతున్నారని, దీన్ని పార్టీ మార్పుగా కాకుండా ప్రజల వైపు వేసిన సామాజిక అడుగుగా చూడాలని రాకేష్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ కౌన్సిలర్ల చేరికపై ఆ పార్టీ నేతలు చేస్తున్న రాద్ధాంతం వారిలోని ఆత్మన్యూనతా భావానికి, ఓటమి భయానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. దళితుల సంక్షేమం గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీకి లేదని, పదేళ్ల కాలంలో దళితులకు మీరు చేసిందేమిటి? మీరు నిర్మించిన దళిత గడపల నాణ్యత ఎంత? దీనిపై రాజన్న గుడి ముందే బహిరంగ చర్చకు సిద్ధమా? అని ఆయన పత్రిక ప్రకటనలో సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చి, ఫోటోలకు ఫోజులిచ్చి మాయమయ్యే నాయకులను వేములవాడ ప్రజలు ఇప్పటికే తిరస్కరించారని, అందుకే మొన్నటి ఎన్నికల్లో మూడో స్థానానికి పరిమితం చేశారని గుర్తు చేశారు. వేములవాడ గల్లీ గల్లీ తెలిసిన నాయకులం మేము, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములమవుతుంటే.. కనీసం ఇక్కడి వార్డుల పేర్లు కూడా తెలియని వ్యక్తులను తెచ్చి ప్రెస్ మీట్లు పెట్టించడం బీఆర్ఎస్ రాజకీయ ఖాళీతనానికి పరాకాష్ట అని విమర్శించారు. పదేళ్ల నిర్లక్ష్యానికి గురైన రోడ్లు, బ్రిడ్జులు, డ్రైనేజీ వ్యవస్థలను కాంగ్రెస్ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరిస్తోందని, ప్రజల్లో వస్తున్న మార్పే అభివృద్ధికి నిదర్శనమని రాకేష్ పేర్కొన్నారు. ప్రజల కడుపు నిండితే బీఆర్ఎస్ నాయకులకు కడుపులో మంట ఎందుకని, అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలే మీకు సరైన బుద్ధి చెబుతారని, మాటలతో రాద్ధాంతాలు చేయడం కాదు అభివృద్ధి చేసే దమ్ముంటే నిరూపించుకోవాలని ఆయన సవాల్ విసిరారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మరింత వేగంగా, వేములవాడను ఆదర్శవంతమైన పట్టణంగా మారుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



### గోకుల్ నగర్ వాసులకు రెండేళ్లకు

## తీరిన మంచినీటి కష్టాలు

**మంథని, ( జనంసాక్షి):**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రం పరిధిలోని గోకుల్ నగర్ వాసులకు సుదీర్ఘకాలం రెండేళ్ల తర్వాత మంచినీటి కష్టాలు గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ చొరవ తో ఎట్టకేలకు తీరాయి. మిషన్ భగీరథ పైప్ లైన్ వేసి రెండేళ్లు గడిచిన కనెక్షన్ ఇవ్వకపోవడంతో గోకుల్ నగర్ కు చెందిన సుమారు 30 కుటుంబాలు మిషన్ భగీరథ నీరు అందక ఇన్నేళ్లు ఇబ్బందులు పడ్డారు. సర్పంచ్ ప్రత్యేక చొరవ తీసుకొని శనివారం తవ్వకాలు జరిపించి మిషన్ భగీరథ పైప్లైన్ కు కనెక్షన్లు ఇప్పించడంతో సదర్ ముప్పై కుటుంబాలకు మంచినీటి కష్టాలు తీరాయి. దీంతో గోకుల్ నగర్ వాసులు సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన వెంట స్థానిక వార్డు సభ్యురాలు గొట్టే సరిత సంపత్, జిపి సిబ్బంది ఉన్నారు.



## మాతృ భాషను పరి రక్షించుకోవడం అందరి బాధ్యత తెరవే జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21 (జనం సాక్షి)**
తెరవే ఆధ్వర్యం లో శనివారం కవులకు సన్మానం భాషా మాధ్యమం మాతృ భాష తోనే సాధ్యమని, తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షులు శిక్షక్ అన్నారు. మాతృ భాష విలువను గుర్తించాలని పర భాషా వ్యామోహం ను వదిలి మాతృ భాష సౌందర్యాన్ని గుర్తించాలని,మనసు మమతల చెలిమి మాతృ భాషకే సొంతమని కవులు అభిప్రాయపడ్డారు. మధురమైన తెలుగు భాష మాధుర్యాన్ని ప్రపంచానికి చాటాలన్నారు. కార్యక్రమం లో కందుకూరి శ్రీనివాస్, శ్యామ్ కుమార్,ఎనిశెట్టి గంగా ప్రసాద్,నాగభూషణం, ఎంబారి లింగం, ఫణి కుమార్, రామచంద్రం, చంద్రకాంత్,కాశనర్సయ్య,సుధాకర్,అల్లాడి నర్సయ్య,రాజయ్య,తదితరులను,తె ర వే ఆధ్వర్యం లో సన్మానించారు. మాతృభాషా విలువలను తెలిపే విధం గా కవితా గానాలు చేశారు.

### టాస్క్ సెంటర్ ను నిరుద్యోగ యువత

## సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ఫిబ్రవరి 21(జనంసాక్షి) : పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో టాస్క్ రీజనల్ సెంటర్ ఉచితంగా పలు టెక్నికల్ కోర్సుల్లో శిక్షణ ఇస్తోందని, ఆర్టిసి బస్ డిపో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న టాస్క్ సెంటర్లో ఈ శిక్షణ కార్యక్రమాలు అందిస్తామన్నారు. జావా వెబ్ డెవలప్మెంట్, పైథాన్, సీ, సీ౦౦, హెచ్‌టిఎంఎల్, సీఎస్ఎస్, జావాస్క్రిప్ట్, టాలీ విత్ జీఎస్టీ, మెడికల్ కోడింగ్ ఔ బిల్లింగ్, ఆప్టిట్యూడ్, రీజనింగ్, సాఫ్ట్ స్కిల్స్ వంటి ముఖ్యమైన కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,టాస్క్ సెంటర్లో శిక్షణ పొందిన వారికి మంచి జీతాలతో ఉద్యోగాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఫిబ్రవరి 28 లోపు టాస్క్ సెంటర్లో పేరు నమోదు చేసుకోవాలని మరింత సమాచారం కోసం 90595 06807 నంబర్లో సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## ఆకునూరులో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం - వ్యాసరచన పోటీలు

**సైదాపూర్ ఫిబ్రవరి 21( జనం సాక్షి)**
శనివారం రోజున హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవము సందర్భంగా సైదాపూర్ మండలం ఆకునూరులో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు దేశభాషలందు తెలుగు లెస్స అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి మంచి ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థినులు బిసిరి, కే కార్తీక, కే దీక్షిత లకు బహుమతులుగా శంకర్ నారాయణ డిక్షనరీలను ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ ఇన్చార్జి స్పెషల్ ఆఫీసర్ ఎస్ సునీత చేతుల మీద విద్యార్థులకు అందించారు. అనంతరం ట్రస్ట్ విద్యార్థులకు పెన్నులు కూడా అందజేశారు. వ్యాసరచన పోటీలో ప్రతిభ కనబరిచిన వారిని ఉపాధ్యాయ బృందం అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫలించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు కృషి

### - రైతులకు బాసటగా నిలిచిన ఎమ్మెల్యే విజయరమణ రావు

### - పత్తి కొనుగోలుకు మరొక వారం రోజుల గడువును పెంచిన ప్రభుత్వం




**పెద్దపల్లి,ఫిబ్రవరి 21(జనంసాక్షి) :**
ఈనెల ఫిబ్రవరి 20వ తేదీ నుండి పత్తి కొనుగోలు ప్రక్రియ ముగింపు అవుతుందని (సి సి ఐ)(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) తెలుపగా పెద్దపల్లి మరియు ఇతర ప్రాంతాల రైతులకు నష్టం కలగకుండా ఉండేందుకు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కి గురువారం రోజున ఫోన్ కాల్ చేసి పత్తి కొనుగోలు గురించి మరియు మిగిలిన పత్తి నిలువల గురించి క్లుప్తంగా వివరించగామంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెంటనే స్పందించి సిసిఐ వారికి మరియు ప్రభుత్వానికి పత్తి రైతుల సమస్యలను అలాగే కొనుగోలు ప్రక్రియ మరికొన్ని రోజులు సడలింపు అవకాశం కల్పించాలని సూచించగా శనివారం రోజున పత్తి కొనుగోలు ప్రక్రియ మరొక వారం రోజుల పాటు అంటే ఈనెల ఫిబ్రవరి 27వ తేదీ వరకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పత్తి రైతుల కష్టాలను తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కొనుగోలు ప్రక్రియను మరికొన్ని రోజులకు పెంచడానికి కృషి చేసిన గౌరవ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావుకి మరియు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా వారు వెంటనే మా దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే విజయరమణ రావు రైతులకు సూచించారు.




# ఉద్యమ జెండా పట్టిన చేతులకు అండగా ప్రభుత్వం

## ○మంత్రి పొన్నం ప్రభాకర్ తీపి కబురుతో ఉద్యమ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం

పెద్దపల్లి,ఫిబ్రవరి 21(జనంసాక్షి) : తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన ఉద్యమకారుల సంక్షేమంపై ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం పట్ల ఉద్యమకారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.శనివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ మరియు జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్,జిల్లా మహిళా అధ్యక్షురాలు దుబాటి చంద్రకళ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం గల్లీ నుండి ఢిల్లీ దాకా సాగిన తొలి,మలి దశ ఉద్యమాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం తగిన న్యాయం చేయబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఎన్నికల హామీ మేరకు అర్హులైన ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించాలని,కేవలం ఎఫ్ఐఆర్ ఉన్న వారినే కాకుండా ఉద్యమాన్ని ఉవ్వెత్తున లేపి అన్ని రకాలుగా నష్టపోయిన వారిని కూడా గుర్తించి న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.నీళ్లు, నిధులు,నియామకాలే లక్ష్యంగా 13 ఏళ్ల పాటు తమ జీవితాలను పక్కన పెట్టి పోరాడామని,ప్రస్తుతం ఎంతో మంది ఉద్యమకారులు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఏఐసీసీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా భూమి మరియు పెన్షన్ సౌకర్యాలు కల్పించడం హర్షణీయమని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి శ్రీధర్ బాబు,ఎమ్మెల్యేలు విజయ రమణారావు,మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,ఎంపీ గడ్డం వంశీకృష్ణ,ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ నాయకత్వంలో ఉద్యమకారులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.ఉద్యమకారుల గుర్తింపు కోసం ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేయబోతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించడం తమకు తీపి కబురు అని వారు తెలిపారు.ఈ సమావేశంలో పొత్తు జ్యోతి రెడ్డి,లలిత ఠాకూర్,రాష్ట్ర కార్యదర్శులు బత్తుల శంకర్,కందుల సదాశివ,మాడ నారాయణ రెడ్డి,జర్నలిస్టు ఫోరం నాయకులు సురేష్ గౌడ్,ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి,కందుల అశోక్ పటేల్,జునుగురి సుధాకర్,మంద భాస్కర్,కాల్వల తిరుపతి,చంటి నరసక్క,ఆలేటి ఎల్లమ్మ,గట్ల రవీందర్ రెడ్డి,మొలుగూరి నరసయ్య,రూపా ఠాగూర్,గడ్డం లక్ష్మి,పెంచాల మల్లయ్య,గుజ్జుల పద్మ,జ్యోతి ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా సామ్రాజ్యవాదాన్ని తరిమికొడదాం

**కోదాడ, ఫిబ్రవరి21 (జనంసాక్షి):**
అమెరికా సామ్రాజ్యవాదం తన ఆధిపత్యాన్ని తన ఆయుధ బలగాన్ని ఉపయోగించి ప్రజాస్వామ్య దేశాల పైన యుద్ధాలు ప్రకటించి క్రూడ్ ఆయిల్ కొల్లగొట్టేందుకు తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు . శనివారం సుందరయ్య భవనంలో సిపిఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం ఫిబ్రవరి 21 న రెడ్ బుక్ డే సందర్భంగా ×బరితెగించిన అమెరికన్ సామ్రాజ్యవాదం అనే× పుస్తకం పై నియోజకవర్గ స్థాయిలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నెమ్మది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక దేశాల మధ్య యుద్ధాలను సృష్టిస్తూ ప్రపంచంలో అశాంతిని సృష్టిస్తూ ఆయుధాలను అమ్ముకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల వెనిజులాలో ప్రజాస్వామ్య రహితంగా ఎన్నికైన ఆదేశ అధ్యక్షుడు నికోలస్ మధురో ను అతని భార్యను అర్ధరాత్రి కిడ్నాప్ చేసి అమెరికాకు తరలించడం అమానవీయ చర్య అని ఆయన విమర్శించారు .అట్లాగే గతంలో అమెరికా ఇరాక్ లిబియా చిలి ఆఫ్ఘనిస్తాన్ అధ్యక్షుల్ని హతమార్చి తన కీలుబొమ్మ ప్రభుత్వాలును పెట్టుకొని చమురు ఆధిపత్యాన్ని చలామణి చేశారని ఆయన అన్నారు .ఆయా దేశాల పైన యుద్ధాలు చేసి తన ఆయుధ సంపదను అమ్ముకుంటున్నారని ఆయన విమర్శించారు. ఇటీవల అధికారంలోకి వచ్చిన తర్వాత సుంకాల పేరుతో భారత్ పై యుద్ధం ప్రకటించారని అమెరికా ట్రంప్ తనపై సుంకాల విధిస్తుంటే మోడీ మాత్రం మౌనవ్రతం వీడలేదని ఆయన విమర్శించారు సామ్రాజ్యవాదం లాంటి విష సర్పాలను అంతమొందించకపోతే ప్రపంచ శాంతికి మనుగడ ఉండదని ఆయన అన్నారు . ఈ యొక్క సమావేశానికి రాపోలు సూర్యనారాయణ అధ్యక్ష వహించగా ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే సైదా జిల్లెపల్లి నరసింహారావు జూలకంటి విజయలక్ష్మి బెల్లంకొండ సత్యనారాయణ సిపిఎం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు మునగాల సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అలసగాని బ్రహ్మయ్య నాగటి రాములు ఉయ్యాల నరసయ్య దేవర వెంకటరెడ్డి వీరబోయిన వెంకన్న చందా చంద్రయ్య మండవ వెంకటాద్రి సోంపంగు జానయ్య ఆరే రామకృష్ణారెడ్డి జుట్టుకొండ వీరయ్య కొండమడుగుల చిన్న వెంకటేశ్వర్లు గోపతి బిక్షం తదితరులు పాల్గొన్నారు.





# మున్సిపల్ చైర్మన్‌కు విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం సన్మానం

**పెద్దపల్లి,ఫిబ్రవరి 21(జనంసాక్షి) :**
పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన నూగిళ్ల మల్లయ్యను విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షులు భీమోజు సురేందర్ చారి నాయకత్వంలో చైర్మన్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన సంఘం నాయకులు,ఆయనకు శాలువా కప్పి పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సురేందర్ చారి మాట్లాడుతూ సామాన్య కార్యకర్త స్థాయి నుండి మున్సిపల్ చైర్మన్‌గా ఎదిగిన నూగిళ్ల మల్లయ్య నాయకత్వంలో పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం చైర్మన్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నాగులమల్యాల ప్రసాద్,జిల్లా కార్యదర్శి గర్రెపల్లి రాజు,ఉపాధ్యక్షులు చేల్లోజు సుదర్శన్,బీసీ సంఘం నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్లతో పాటు అలువోజు మునేందర్,బి.హరీష్,బి.బాస్కర్,నూతి రవేందర్ మరియు ఇతర విశ్వబ్రాహ్మణ,నాయకులు పాల్గొన్నారు.

# రాఘవపూర్ ఇటుక బట్టీలో ఆకస్మిక తనఖీ చేసిన జిల్లా జడ్జి భవాని



**పెద్దపల్లి,ఫిబ్రవరి 21(జనంసాక్షి) :**
వలస కార్మికులకు అందిస్తున్న సౌకర్యాలపై అందిన ఫిర్యాదు మేరకు శనివారం ఆకస్మిక తనికి చేసి వసతులు సరిగా లేవని యాజమాన్యం పై అసహనం వ్యక్తం చేసిన జిల్లా న్యాయసేవదీకారా సంస్థ అధికారి జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ వి. భవాని పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న (వి ఎస్ ఆర్)ఇటుక బట్టలో మౌలిక సదుపాయాలు మరియు కార్మికుల జీవన విధానం పై జిల్లా సివిల్ జడ్జీ భవానీ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవపూర్‌లోని (వి ఎస్ ఆర్)ఇటుక బట్టిని సందర్శించిన ఆమె, అక్కడ పనిచేస్తున్న కార్మికులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. కార్మికులకు కల్పిస్తున్న వసతులు, తాగునీరు, విద్యుత్, నివాస ఏర్పాట్లు, వైద్య సౌకర్యం ,భద్రతా చర్యలు తదితర అంశాలను పరిశీలించారు.అలాగే కార్మికులకు చెల్లిస్తున్న కూలీ వివరాలు, ఉపాధి పరిస్థితులు, పని గంటలు వంటి విషయాలపై సమగ్రంగా ఆరా తీశారు. కార్మికుల సంక్షేమం కోసం అవసరమైన సూచనలు కూడా చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా లేవని, స్త్రీలకు పురుషులకు ఒకే చోట బాత్రూములు ఉండడం వలస కూలీలు నివసించే గదులలో సరియైన వెంటిలేషన్ లేకపోవడం వలస కూలీలు పాఠశాల నిర్వహణలో ఉపాధ్యాయుల కొరకు విషయంలో యాజమాన్యంపై వ్యక్తం చేసి వారం రోజుల్లో వలస కూలీలకు మెరుగన్న సౌకర్యాలు కల్పించాలని లేనియెడల చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వారితో జిల్లా కార్మిక శాఖ అధికారి హేమలత,తహసిల్దార్ డి రాజయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఐ శ్రీనివాస్,ఎస్ ఐ బి మల్లేశం తదితరులు ఉన్నారు.

